



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మార్చి 16,2026


సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




# 5 రాష్ట్రాల్లో మోగిన ఎన్నికల నగారా

## తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో ఒకే విడతలో ఎన్నికలు

- పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో పోలింగ్
- కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల
- మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్
- మే 4న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- 2.19 లక్షల పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



న్యూఢిల్లీ, మార్చి 16 : దేశ రాజకీయాల్లో కీలకమైన ఐదు ప్రాంతాల్లో అసెంబ్లీ ఎన్నికల సందడి ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక షెడ్యూల్‌ను ప్రకటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషనర్లు ఎస్.ఎస్. సంధు, వివేక్ జోషీలతో కలిసి ఆదివారం న్యూఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల తేదీలను వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో

(మిగతా 2వ పేజీలో)



# ఐక్యతే తెలంగాణ శక్తి: సీఎం రేవంత్

- మత సామరస్యం రాష్ట్ర పురోగతికి పునాది
- గంగాజమునా సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత అని వ్యాఖ్య
- మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి కట్టుబాటు
- రంజాన్ ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి సందేశం
- సంక్షేమ పథకాలలో మైనారిటీలకు సముచిత ప్రాధాన్యం
- సేవా భావం, క్రమశిక్షణకు ప్రతీక రంజాన్ మాసం

హైదరాబాద్, మార్చి 16 : తెలంగాణ రాష్ట్రంలో మత సామరస్యం, ఐక్యతే అసలైన అభివృద్ధి శక్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గంగాజమునా సంస్కృతి తెలంగాణ నేలపై బలంగా వర్ధిల్లుతోందని, అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని అన్నారు. దేశంలో కొందరు మతపరమైన విభేదాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి సామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి శాసనసభ, మండలి సమావేశాలు

- గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- 20న 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
- నెలాఖరు వరకు సమావేశాలు జరిగే అవకాశం
- అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ
- బీఏసీ సమావేశంలో ఎజెండా ఖరారు
- స్పీకర్‌పై అవిశ్వాసం సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్న బీఆర్ఎస్
- బడ్జెట్ భేటీ ఏర్పాట్లపై స్పీకర్, చైర్మన్ సమీక్ష

హైదరాబాద్, మార్చి 16 : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టి సభ ఆమోదం పొందనుంది. ఉదయం 11:45 గంటలకు సమావేశాలు ప్రారంభమవుతాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం సభ మంగళవారానికి వాయిదా పడుతుంది. తర్వాత శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశమై సమావేశాల పూర్తి ఎజెండాను ఖరారు చేయనుంది. ఈ నెలాఖరు వరకు బడ్జెట్ సమావేశాలు కొనసాగనున్నట్లు సమాచారం.

### ముందుగా తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

సమావేశాల ప్రారంభానికి ముందు అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆవిష్కరించనున్నారు. ఉదయం 11:27 నుంచి 11:37 నిమిషాల మధ్య ఈ కార్యక్రమం జరగనుందని

(మిగతా 2వ పేజీలో)



### మొయినాబాద్ డ్రగ్స్ కేసు సంచలనం

# మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి జైలుకు

- ఫాంహౌస్ పార్టీ కేసులో కీలక మలుపు..
- రోహిత్‌రెడ్డి సహా ముగ్గురికి 14 రోజుల రిమాండ్
- డ్రగ్స్ పరీక్షల్లో ఆరుగురికి పాజిటివ్
- ఏలూరు ఎంపీకి కూడా డ్రగ్స్ ఆనవాళ్లు
- పోలీస్ దాడి సమయంలో కాల్పుల ఆరోపణలు
- డ్రగ్స్ సరఫరాపై మరింత విచారణ
- మొయినాబాద్ కేసుతో రాజకీయ వర్గాల్లో చర్చ



మొయినాబాద్/చేవెళ్ల, మార్చి 15: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. రోహిత్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మలకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఈ ముగ్గురిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

### డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్

ఫాంహౌస్‌లో జరిగిన పార్టీలో పాల్గొన్న వారందరికీ పోలీసులు యూరిన్, రక్త పరీక్షలు నిర్వహించారు. మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. పాజిటివ్‌గా తేలిన వారిలో రోహిత్‌రెడ్డి, ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, నమిత్ శర్మతో పాటు ఏపీకి చెందిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డి ఉన్నట్లు వెల్లడించారు.

### కొందరికి స్టేషన్ బెయిల్

డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నప్పటికీ ఎంపీ మహేశ్‌కుమార్‌తో పాటు మరికొందరికి



కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?
టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్



డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

# ఇరాన్‌పై దాడుల తీవ్రత.. ఇస్ఫహాన్‌లో బాంబుల వర్షం

- అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో భారీ నష్టం
- ఇస్ఫహాన్‌లో 15 మంది మృతి, పలువురు గాయాలు
- అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్ దాడులు
- యుద్ధం ఇంకా మూడు వారాలు కొనసాగే అవకాశం



దుబాయ్/టెహ్రాన్, మార్చి 16: పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు కొనసా గుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా మరియు ఇరాన్ మధ్య జరుగుతున్న ఘర్షణలు ఆదివారం నాటికి 16వ రోజుకు చేరాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని ప్రముఖ పారిశ్రామిక నగరం ఇస్ఫహాన్‌పై అమెరికా సైన్యం భారీ బాంబుదాడులు చేపట్టింది. ఈ దాడుల్లో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక వర్గాలు వెల్లడించాయి. మరికొందరు గాయపడ్డారు.

### ఇరాన్‌లో ఉద్రిక్తతలు

వాయవ్య ఇరాన్‌లో ఇజ్రాయెల్‌కు సహకరిస్తున్నారన్న అనుమానంతో 20 మందిని పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం. మరోవైపు

# ఘనంగా రాపర్తి రవీందర్ నాయి జన్మదిన వేడుకలు

**శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు**





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ప్రముఖ రియాల్టర్ రాపర్తి రవీందర్ నాయి జన్మదిన వేడుకలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రవీందర్ నాయి మా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా మాకు వెన్నంటే ఉంటూ మా సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తూ అమ్మవారికి నిత్య పూజలు, బోనాల పండుగలు ఘనంగా నిర్వహించడంలో ముందుంటూ నాయి బ్రాహ్మణుల ప్రతి సమస్యను తానే ముందుండి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మా నాయకుడు రాపర్తి రవీందర్ నాయిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ, కే రవి, కే నరసింహ, వివన్, కొండ శీను, లక్ష్మణ్, మల్లేష్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవసేవే... మాధవసేవ

**కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు ప్రసాద వితరణ**





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి వనస్థలిపురం అనాధ పాఠశాల విద్యార్థులకు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో హాస్టల్లోని నిరుపేద పిల్లలకు రోజువారీ అల్పాహారం ఏర్పాటు చేసింది, దీనిలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, పిల్లల నోటికి ఆహారం చేరాలనేది మన సొసైటీ అధికారుల కల అని అన్నారు. అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సునీల్ దారాడే, సురేష్ ధవాలే, మనీష్ అగర్వాల్ మరియు ఎం స్వామి ఈ సేవలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నుల పండుగగా శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 15 చౌటుప్పల్ పట్టణం లోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, ఎదుర్కోళ్ళు, ఉదయం 11-30 ని లకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, రాత్రి 8గంటలకు, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు, వైస్ చైర్మన్ గోశిక వినయ్, దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలకరాజు నాగరాజు (మల్లేష్), ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి మల్లేష్ గౌడ్, గట్టు పవన్, నకిరేకంటి శ్రీశైలం, ఉదరి మారయ్య ఉదరి యాదయ్య, చెవగొని మహేష్, జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు, ఉయ్యాల పల్లవి, గంగిరెడ్డి నాగలక్ష్మి, బత్తుల శ్రీశైలం గౌడ్, మంచికంటి భాస్కర్, గుజ్జల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.













## మొయినాబాద్ డ్రగ్స్ కేసు సంచలనం

# మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి జైలుకు

విడుదల చేశారు. మిగిలిన ముగ్గురిపై మాత్రం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు ఫాంహౌస్‌పై దాడి చేసిన సమయంలో కాల్పులు చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. నమిత్ శర్మ కాల్పులు జరిపాడని, అయితే తుపాకీ లైసెన్స్ రితేశ్‌రెడ్డి పేరిట ఉందని పోలీసులు తెలిపారు. కాల్పులు జరపాలని రోహిత్‌రెడ్డి సూచించినట్లు ఆరోపించారు. ఈ అంశాల ఆధారంగానే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

**రోజంతా హైడ్రామా**

శనివారం రాత్రి ఈగల్ టీం, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు కలిసి ఫాంహౌస్‌పై దాడులు నిర్వహించారు. అనంతరం నిందితులను మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌కు కాకుండా శంషాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నిందితులు ఎక్కడ ఉన్నారన్న అంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**డ్రగ్స్ సరఫరాపై దర్యాప్తు**

ఫాంహౌస్ పార్టీలో డ్రగ్స్ ఎలా చేరాయన్న దానిపై పోలీసులు మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. రోహిత్‌రెడ్డి పీఏ ఇచ్చిన సమాచారం ఆధారంగా కౌశిక్ రవిని ప్రశ్నించారు. బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి సిమ్లా ట్రిప్ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడించినట్లు సమాచారం. పోలీసుల దాడి సమయంలో రోహిత్‌రెడ్డి పీఏ శ్రవణ్ తన వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లను ధ్వంసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. అందులో ఒకటి రోహిత్‌రెడ్డి ఫోన్ కాగా, మరొకటి శ్రవణ్‌దిగా గుర్తించారు. ఈ ఘటనపై కూడా పోలీసులు ప్రత్యేకంగా విచారణ కొనసాగిస్తున్నారు.

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?
## ::: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్

హైదరాబాద్, మార్చి 16 : మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం...
## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. "ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

# 5 రాష్ట్రాల్లో మోగిన ఎన్నికల నగారా



మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో దశ ఏప్రిల్ 29న జరుగుతుంది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23న ఒకే దశలో ఓటింగ్ నిర్వహించనున్నారు. కేరళలో 140, అస్సాంలో 126, పుదుచ్చేరిలో 30 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 9న ఒకే దశలో పోలింగ్ జరగనుంది. ఈ ఐదు ప్రాంతాల్లో జరిగిన పోలింగ్ అనంతరం మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఎన్నికల్లో మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ జరుగుతుందని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో సుమారు 17.4 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా 2.19 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కేంద్రంలో సగటున 750 నుంచి 900 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం దాదాపు 25 లక్షల మంది సిబ్బంది విధుల్లో పాల్గొనను న్నారని సీఈసీ తెలిపారు. వృద్ధులు, దివ్యాం గులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి సౌకర్యవంతంగా ఓటు వేయేలా చర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు. యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఎన్నికల్లో హింసకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించింది.

ఎన్నికల ప్రక్రియలో డబ్బు, ప్రలోభాలకు తావు లేకుండా చర్యలు తీసుకుంటామని కూడా స్పష్టం చేసింది.

**8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్ర, కర్నాటకల్లో రెండేసి స్థానాలకు, గోవా, గుజరాత్, నాగాలాండ్, త్రిపురలో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. గోవా, కర్నాటక, నాగాలాండ్, త్రిపురల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, గుజరాత్, మహారాష్ట్రలో ఏప్రిల్ 23న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కూడా మే 4న జరుగుతుంది.



## అల్కాపురి కాలనీలో ఈస్టీ టెక్స్టైల్స్ ను ప్రారంభించిన దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ అల్కాపురి కాలనీ లోని శ్రీనివాస నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఈస్బీ టెక్స్టైల్స్ నూతన షోరూమ్ ను జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకే అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్థానిక యువత వ్యాపార రంగంలో రాణించడం అభినందనీయమని శ్రీనివాస వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు కొత్త వ్యాపార సంస్థల ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగస్వామి గౌడ్,యాదవ రెడ్డి, జగని రమేష్, పగడాల శ్రీశైలం,పెద్దవూర సైదులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుడ



## కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన.. కోలన్ శంకర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : బిజెపి రాష్ట్ర నేత ఆలుపెరగని ప్రజా పోరాట నాయకుడు కోలన్ శంకర్ రెడ్డిని నూతనంగా బిజెపి రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనర్ గా నియమించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా ఆదివారం బిజెపి నాయకులతో కలిసి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖల మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ తినిపించి, పుష్ప గుచ్ఛం అందజేశారు ఈ సందర్భం గా కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కోపరేటివ్ సెల్ అధ్యక్షుడిగా పదవి రావడానికి సహకరించి నందుకుకేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అలాగే రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావుకి కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ కి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి , డా కే లక్ష్మణ్ ఎంపీకి జిల్లా అధ్యక్షులు రాజ్ బూపాల్ గౌడ్, ఇతర రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు



## అనాథ పిల్లలకు అండగా డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : అనకాపల్లికి చెందిన డాక్టర్ ఎస్ఎన్ఆర్ నోబుల్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని అనాథ శరణాలయాల్లో నిత్యావసర సరుకులు, తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శరకడం నూకరాజు, సెక్రటరీ జయలక్ష్మి పాల్గొని విద్యార్థులు, చిన్నారులకు కావాల్సిన వస్తువులను అందజేశారు. ఏఎంఏఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, రసాయన శాస్త్ర పుస్తక రచయిత శరకడం నూకరాజు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చీర్స్ ఫౌండేషన్ ప్రతినిధి అశోక్, ఆంగ్ల ఉపాధ్యాయురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా దళిత రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో లక్కీ హోటల్ దగ్గర కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించినారు అనంతరం హెల్త్ క్యాంపు నిర్వహించారు నాయకులతో పాటు కమిటీ సభ్యులు కూడా రక్త దానం చేసారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాన్యవర్ కాన్షిరాం తన ఉన్నత సైంటిస్ట్ ఉద్యోగానికి రాజీనామా చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని 1984 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ).ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు మరియు అగ్రవర్ణ పేదలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సంఘము అధ్యక్షులు బి సురేష్, ఉపాధ్యక్షులు ఆడపు లక్ష్మణ్, మహిళ అధ్యక్షురాలు అరుణ, నాయకులు, ఎ మధు, వినోద్,రాజేష్,నరేష్,నక్క కృష్ణ, ఇస్లావత్ నరేశ్, పాల్గొన్నారు.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు..

### ఉచితఅంబులెన్స్ సేవలను ప్రారంభించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..






మియాపూర్ వార్త మిర్రర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో మహిళల కోసం విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గత 15 రోజులుగా మియాపూర్ పరిధిలోని వివిధ కాలనీలలో మహిళల కోసం వినోదాత్మక గేమ్స్ , ప్రతిభా పోటీలు నిర్వహించి మహిళలలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రత్యేక ప్రయత్నం చేశారు.ఈ పోటీలలో విజేతలకు మొత్తం 24 మొదటి బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.5,000 విలువైన బహుమతి) మరియు 24 రెండవ బహుమతులు (ప్రతి ఒక్కరికీ రూ.3,000 విలువైన బహుమతి) అందజేశారు. అదనంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా చీరలను పార్టిసిపేషన్ బహుమతులుగా 800 వందలు మందికి అందజేసారు.మహిళ మహారాణి మహిళ సంకల్పిస్తే ఏదైనా సాధ్యం అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం మియాపూర్‌లోని ప్రగతి ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమంలో బహుమతి ప్రదానోత్సవం మరియు విందు కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదే సందర్భంగా మియాపూర్ ప్రాంత ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ఈ సేవను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రిన్సిపల్ కమిషనర్ ఇన్కమ్ ట్యాక్స్ కె మధుసూదన్,అర్జున అవార్డు గ్రహీత జీవంజీ దీప్తి, డాక్టర్ జె బి రావు మియాపూర్ లా అండ్ ఆర్డర్ ఎస్.ఐ వెంకటేష్, కిమ్స్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కావ్య ప్రియ,మియాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ వసుంధర, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ బోయిని మహేష్ యాదవ్, నిమ్మల రామకృష్ణ గౌడ్,మోహన్ ముదిరాజ్,మువ్వ సత్యనారాయణ, పురుషోత్తం యాదవ్, ఓం ప్రకాష్, కృష్ణ పటేల్,డిఎస్ ఆర్ కె ప్రసాద్, బాబ్జి, సుధీర్,వినయ్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,తదితర ప్రముఖులు ఏ ఆర్ పి టీం సబ్యులు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.దాదాపు 1300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలు సమాజ అభివృద్ధికి పునాది, మహిళ సాధికారతే దేశ అభివృద్ధికి మార్గం అని తెలిపారు. ఇంత భారీ స్థాయిలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, పాల్గొన్న ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలియజేసి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.

# అల్లీపూర్ గ్రామంలో వారసంత ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీఓ సుష్మ

### పారిశుధ్య కార్మికులకు సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మర్చి 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వారసంతను వైభవంగా ప్రారంభించారు. సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) సుష్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక కచేరి నుంచి జెండా వరకు ఏర్పాటు చేసిన ఈ వారసంతను ఆమె రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులను ఎంపీఓ సుష్మ ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి, శానిటేషన్ కు సంబంధించిన వస్తు సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినయ్ కుమార్, వార్డు సభ్యులు అనుమల్ల రాజ్ కుమార్, వనిత, రోజా, సంధ్య, కారోబార్ రాజేందర్, నాగభూషణం, భూమయ్య, మల్లేశం, రాజేందర్, సురేష్, రాజు, మనీష్, రచన్ రత్నకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గ్రామంలో అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్‌లకు మూతలు ఎక్కడ

### - ప్రజల త్రాగు నీరు పై జిహెచ్ఎంసి ఇంత నిర్లక్ష్యమా రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి






వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల్ బడంగ్పేట్ సర్కిల్ 62వ బాలాపూర్ డివిజన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ఉన్న అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్ సంపులకు సరైన మూతలు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మూతలు లేకపోవడంతో వాటర్ ట్యాంక్‌లలో చెత్త చెదారం పడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పలు జీవరాసులు కూడా ట్యాంక్‌లలో పడే ప్రమాదం ఉండటంతో ప్రజలకు సరఫరా చేసే తాగునీరు కలుషితమై ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించి అత్యంత కీలకమైన తాగునీటి విషయంలో కూడా జిహెచ్ఎంసి అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు.కాబట్టి వెంటనే స్పందించి బాలాపూర్ గ్రామంలోని అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్‌లకు బలమైన సురక్షితమైన మూతలు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే విధంగా అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి వెనుకాడబోమని రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మురళీధర్ రెడ్డి సైదులు సతీష్ నంద నాగరాజు పవన్ తదితరులు పాల్గొన్నారు

## వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. రవిబాబు



ఎల్బీనగర్ 15 మార్చి

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ గా ఎస్. రవిబాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ కమీషనరేట్ లో ఎస్సైగా, రాచకొండ కమీషనరేట్ లో రవిబాబు ఇన్స్పెక్టర్ గా పనిచేసారు. మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో ఎస్ బి లో ఇన్స్పెక్టర్ గా పనిచేసిన రవిబాబు వనస్థలిపురం హె చ్ ఓ గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం వనస్థలిపురం ఇన్స్పెక్టర్ గా ఛాబశ్రీ చేసిన టి. మహేష్ హైదరాబాద్ కమిషనరేట్ కీ బదిలీ అయ్యారు. కొత్తగా ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్. రవిబాబు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే సాధ్యమైనంత వరకు చట్ట పరంగా పరిష్కారం చేస్తానని గుర్తు చేశారు. తమ పై అధికారుల ప్రచారంతో పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిష్కారం కృషి చేస్తానని, అందుకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు సంపూర్ణంగా తమకు సహకరించాలని రవి బాబు కోరారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన దేప భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ కుమారుడు కాకి శివరామకృష్ణ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడీ గోపాల్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత ముప్పిడి లింగస్వామి గౌడ్,యాదవ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి,పోతర్ల తిరుపతయ్య, మహేందర్,సామిడీ చరణ్ రెడ్డి,పెద్దవూరసైదులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## వైయస్సార్ చౌరస్తా లో చలివేంద్ర ప్రారంభించన టి పి సీ సి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి



ఎల్బీనగర్ 15 మార్చికామినేని భగత్ సింగ్ ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ వైయస్సార్ చౌరస్తాలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం టీ పి సి సి మెంబెర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతు వేసవి కాలంలో ప్రధాన రహదారి వెంట వెళ్లి పాదాచారులకు, ప్రయాణికులకు దాహ్పిక తీర్చడం అంటే గొప్ప మానవత్వం విలువ కలిగిన కార్యక్రమమని అన్నారు. వేసవి కాలనీ దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆటో కార్మికులను ప్రభాకర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆటో కార్మికుల ను అభినదించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సోదరులు, యువ జన కాంగ్రెస్ నాయకులు జక్కిడి సత్యతేజ్ రెడ్డి, శ్యామల్ రెడ్డి, రాజశేఖర్, మున్నా జానీ, రాజు, విఠల్ రెడ్డి పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం

కల్వకుర్తి, మార్చి 15 (వార్త మిర్రర్ ప్రతినిధి): జేపల్లి గ్రామపంచాయతీలో "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులను సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రతలో కార్మికుల సేవలు అమూల్యమైనవని అన్నారు. వారి కృషి వల్లే గ్రామం పరిశుభ్రంగా ఉండగలుగుతోందని తెలిపారు. కార్మికుల శ్రమకు గ్రామ ప్రజలు ఎప్పటికీ కృతజ్ఞులుగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వంకేశ్వర్ మధు, వార్డు సభ్యులు మూడవత్ బాషా, మూడవత్ భాస్కర్, గ్రామ కార్యదర్శి మల్లేష్, గ్రామస్తులు వంకేశ్వరం రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## నూతన రాజ్యసభ సభ్యుడిని కలిసిన టాస్కిసి ఓ ఓ

### - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి, మార్చి 15 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.




## దేవేందర్ రెడ్డి, విజయలక్ష్మి రాజు ముదిరాజ్ లకు శుభాకాంక్షలు తెలిపిన.అందెల శ్రీరాములు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 15 : మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్గుల్ బీజేపీ పార్టీ ఆఫీసులో రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ రెడ్డి మరియు కార్యదర్శిగా విజయలక్ష్మి రాజు ముదిరాజ్ నియమితులైనందుకు వారికి మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ నాదర్గుల్ పార్టీ ఆఫీసులో శాలువా కప్పి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ బిజెపి పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మీర్పేట్ ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్ రవీందర్ రఘునాథ్ నాగభూషణం హరినాథ్ చుక్కారావు ప్రభాకర్ యువ నాయకుడు చింటూ విజయలక్ష్మి నాగేశ్వరి దేవి జయలక్ష్మి జిల్లా, మండల, కార్పొరేషన్, మహిళా సీనియర్ సిటిజన్స్ నాయకులందరూ పాల్గొన్నారు




## ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ చేపలు కాలనీలలో రంజాన్ తోఫా పంపిణీ...

మియాపూర్ వార్త మిర్రర్ :

రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయి జ్యోతి నగర్ కాలనీ, ఎం.ఎ నగర్ కాలనీ, స్టాలిన్ నగర్ కాలనీ, మక్త మహబూబ్ పెట్ విలేజ్ లో గల మసీదుల వద్ద జరిగిన రంజాన్ తోఫా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ, పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హైదర్నగర్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ శ్రీ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ లతో పాటు మియాపూర్ డివిజన్ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము, యశ్వంత్ లో పాల్గొన్నారు.



## ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి మార్చి 15 ఆదివారం (భానువాసరే) ఫాల్గుణ మాసం శు క్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. .ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవానునికి భక్తులు ముడుపులు కట్టారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి, సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, ఎలిమిల్ల సత్యనారాయణ, చెన్నూరి శ్రీధర్, విజయ్ కుమార్, తిరుపతి, రాచర్ల శ్రీనివాస్, రాచర్ల మణికంఠ, మహేష్, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

### ..మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 15

పారిశుధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో




మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, రాకేష్, వైద్యులు డాక్టర్ అనిల్, మేనేజర్ వెంకటి, నాయకులు తురగ శ్రీధర్, మచ్చ శేఖర్, తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్, రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 15:

తెలంగాణ వంజరి సంఘం మాజీ అధ్యక్షులు సాల్వేరు ముత్తయ్య, సత్వాయి భద్రయ్య, లావంగు విశ్వనాథంల స్మారకార్థం సంతాప సభను ఆదివారం తార్నాక లోని వంజరి సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజ హితం, వంజరి కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం వారు నిరంతరం కృషిచేసిన విధానాన్ని వారు స్మరించుకున్నారు. వారు సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ సభలో పాల్గొన్న వారు వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, కందారి వెంకటేశం, కాలేరు అమరేందర్, సురేందర్, విశ్వనాథం, విజయ్ కుమార్, కోటేశ్వర్, సోమేశ్వర్తో పాటు వారి అభిమానులు మరియు సంఘ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.



# కాంగ్రెస్‌లో చేరిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 15:

సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, మెట్టుగూడ వాస్తవ్యులు ర్యాల రాజేందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ సికింద్రాబాద్ ఇంచార్జి ఆదం సంతోష్ కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ కండువా కప్పి ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ర్యాల రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఆకర్షించడంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి తాను కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గండికోట కుమార్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాన్సిరాం,రాహుల్ గాంధీ నిజమైన రాజకీయ వారసులు: డాక్టర్ పిడమర్తి రవి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 15.. భారతదేశానికి కాన్సిరాం, రాహుల్ గాంధీ నిజమైన రాజకీయ వారసులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బహుజన పితామహులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి మాట్లాడుతూ భారతదేశంలో పేదలకు రాజకీయ వేదికలు సమకూర్చే గొప్ప నాయకులు కాన్షీరామ్, రాహుల్ గాంధీ మాత్రమేనని పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించడమే వారి లక్ష్యం అని అన్నారు, వారు ఇద్దరూ వారసత్వ స్వలాభ కాంక్షలు లేకుండా కేవలం ప్రజల కొరకు మాత్రమే జీవించే గొప్ప వ్యక్తులు అని అన్నారు.కాన్షీరామ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ కాన్సిరాం యువతకు ఆదర్శం అని కాన్సిరాం జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్పిఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగా జీవన్ మాట్లాడుతూ దేశంలో పేదలను ముఖ్యమంత్రిలను,



ఎంపీలను ఎమ్మెల్యేను చేసిన ఘనత దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఆరెకంటి శ్రీకాంత్, రామ్మోహన్, కౌశిక్, ప్రసాద్ నాయక్, గోపాల్ పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 15:

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతాఫల్‌మండి కాంగ్రెస్ నాయకుడు, ఒడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడు గండికోట కుమార్, మాణికేశ్వరి నగర్ మహిళా కాంగ్రెస్ సభ్యులు, మహిళలు మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆదం సంతోష్ ఆధ్వర్యంలో గండికోట కుమార్ గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం మరియు మహిళల పాత్రపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

